ఎందరినో దాటి తెలంగాణ మేటి

- తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణకు సరిలేరెవ్వరు
- జీఎస్డీపీలో టాప్.. పదేండ్లలో 190 శాతం వృద్ధిరేటు నమోదు
- 13 పెద్ద రాష్ట్రాలను వెనక్కినెట్టి.. సరికొత్త రికార్డులు నమోదు
- రాబడి లోనూ రారాజే.. 12% దాటి వార్షిక పన్నుఆదాయ వృద్ధి
- జాతీయ సగటుతో పోల్చితే అనేక అంశాల్లో రాష్ట్రం ముందంజ
- రుణాల కట్టడిలో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన తెలంగాణ
- పదేండ్ల ఆర్థిక ప్రగతికి అద్దంపట్టిన సామాజిక ఆర్థిక సర్వే-2024
- అయినా అప్పుల కుప్పగా మారిందంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం
- సంపద వృద్ధిని ప్రస్తావించకుండా పదే పదే రుణాల ప్రస్తావన
- వాస్తవాలను దాచి ప్రజలను మభ్యపెట్టేందుకు విఫలయత్నం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూలై 26 (నమస్తే తెలంగాణ): ఒక రాష్ట్ర అభివృద్ధికి కొలమానాలు అంకెలే. రాష్ట్ర బడ్జెట్, రెవెన్యూ రాబడులు, తలసరి ఆదాయం, జీఎస్డీపీ పెరుగుదలను పరిశీలిస్తే ఆ రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో గుర్తించవచ్చని ఆర్థిక నిపుణులు చెప్తుంటారు. 2014లో పుట్టుకతోనే పుట్టెడు సమస్యలు నెత్తి నెత్తుకొన్న తెలంగాణ.. అన్ని రంగాల్లో అధ్వాన స్థితిలో ఉన్న తెలంగాణ.. 2024 నాటికి చేరిన శిఖరాలను గమనిస్తే.. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో బూడిద నుంచి పుట్టి నిప్పులు కక్కుతూ ఆకాశానికి ఎగిరిన ఫీనిక్స్ పక్షిని తలపించక మానదు. ఈ విషయాలను తాజాగా విడుదల చేసిన సామాజిక ఆర్థిక సర్వే-2024 స్పష్టం చేసింది. కానీ ఈ వాస్తవాలను దాచిపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శత విధాలా ప్రయత్నిస్తున్నది. పదే పదే అప్పుల గురించి ప్రచారం చేస్తూ.. రాష్ట్ర సంపద ఎలా పెరిగింది? రాష్ట్రంలో వ్యవసాయం, రోడ్లు, ప్రాజెక్టులు, పరిశ్రమలు తదితర రంగాల్లో మౌలిక సదుపాయాలు, ఆస్తుల కల్పన ఎలా జరిగింది? అన్నది మాత్రం చెప్పలేదు.

2014లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి, సీఎంగా కేసీఆర్ బాధ్యతలు స్వీకరించిన నాడు.. తెలంగాణ నడి చౌరస్తాలో ఉన్నది. పేరుకే మిగులు బడ్జెట్ అయినా.. అంతకు మించి నెత్తిమీద రూ.77,577 కోట్ల అప్పుతో రాష్ట్రం ఆవిర్భవించింది. కునారిల్లిన వ్యవసాయ రంగం, పరిశ్రమలకు పవర్ హాలిడేలు, గంటలకు గంటలు కరెంటు కోతలు, సాగు, తాగునీటికి కటకట.. ఇలా ఏ రంగం చూసినా నాడు తెలంగాణ చీకటిలో నిలబడిన పరిస్థితి. ఒక రాష్ట్రానికి బడ్జెట్ దిక్సూచి వంటిది. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడపాలంటే ఏయే రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలో గుర్తించి, వాటికి బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయాలి. కానీ తెలంగాణ ఏర్పడే నాటికి బడ్జెట్ పద్దుల తయారీ కూడా అగమ్యగోచరంగా ఉండేది. అన్ని రంగాలు కుప్పకూలిన స్థితిలో ఏ రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలో తెలియని దుస్థితి. ఆర్థిక వనరులు ఏ మేరకు ఉంటాయో తేలని స్థితి. ఇలాంటి పరిస్థితిలో నాటి సీఎం కేసీఆర్ వివిధ రంగాల మేధావులతో చర్చోపచర్చలు జరిపారు. ప్రధాన రంగాలు గాడిన పడాలంటే బండికి ఇరుసు మాదిరిగా విద్యుత్తు రంగం కీలకమని గుర్తించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సగానికిపైగా జనాభాకు జీవనాధారంగా మారిన వ్యవసాయ రంగానికి జవసత్వాలు తేవాలని నిర్ణయించారు. పెట్టుబడులు తరలివస్తేనే రాష్ట్ర యువతకు ఉపాధి లభిస్తుందని తేల్చారు. మరి ఇవన్నీ సాధ్యం కావాలంటే? అప్పటికి రాష్ట్ర బడ్జెట్ రూ.లక్ష కోట్లు మాత్రమే. ఇందులో అత్యధిక శాతం నిర్వహణకే ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో నాటి సీఎం కేసీఆర్ వివిధ మార్గాల ద్వారా రుణాలను సేకరించి.. మౌలిక సదుపాయాలను కల్పించారు. ఫలితంగా పదేండ్లలోనే తెలంగాణ దేశానికే తలమానికంగా ఎదిగింది. అనేక రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. కేసీఆర్ ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకాలతో సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలిచింది. కటిక చీకట్లలో నలిగిన తెలంగాణలో అన్ని రంగాలకు 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా అవుతున్నా.. ఐటీ, ఫార్మారంగాలకు దేశానికే దిక్సూచిగా నిలిచినా.. ప్రపంచ రికార్డులు సృష్టించే సాగునీటి ప్రాజెక్టులు తెలంగాణ గడ్డమీద నిర్మాణం అయినా.. ఇవన్నీ కేసీఆర్ పాలనతోనే సాధ్యం అయ్యాయన్నది సుస్పష్టం.

తల'సిరి' సవ్వడులు

పౌరుల తలసరి ఆదాయాన్ని, ఉత్పాదకతను దేశం లేదా రాష్ట్రాభివృద్ధికి కొలమానంగా తీసుకొంటారు. కేసీఆర్ హయాంలో గడిచిన పదేండ్లలో తెలంగాణ ఈ రెండు అంశాల్లో రాకెట్ వేగంతో దూసుకుపోయింది. తెలంగాణ ఏర్పడినప్పుడు 2014-15లో ప్రస్తుత ధరల వద్ద రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,24,104గా నమోదైంది. 2023-24నాటికి తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,47,299కు ఎగబాకింది. ఈ వ్యవధిలో దేశ తలసరి రూ.86,647 నుంచి రూ.1,83,236కు చేరుకొన్నది. అంటే పదేండ్లలో రాష్ట్ర తలసరి ఆదాయం.. దేశ తలసరి ఆదాయం కంటే 89.53 శాతం ఎక్కువగా నమోదైంది. అంతేకాదు.. దేశ తలసరి ఆదాయం కంటే, రాష్ట్రంలోని 30 జిల్లాల తలసరి ఆదాయం చాలా ఎక్కువ. దేశంలోనే పెద్ద రాష్ట్రాలుగా చెప్పుకొనే గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమబెంగాల్, కర్ణాటక తదితర 13 పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే, తెలంగాణ తలసరి ఆదాయవృద్ధి రేటు ఎంతో ఎక్కువగా నమోదైంది. పదేండ్లలో తెలంగాణ తలసరి ఆదాయంలో 180 శాతం మేర పెరుగుదల నమోదవగా, దేశ ఆర్థిక రాజధాని ముంబై ఉన్న మహారాష్ట్రలో 82 శాతం మాత్రమే వృద్ధి నమోదవడం గమనార్హం. ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లోనూ నమోదైన తలసరి వృద్ధిరేటు తెలంగాణ కంటే తక్కువే.

జీఎస్డీపీలో అగ్రస్థానం

2014-15లో ప్రస్తుత ధరలను బట్టి రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ) రూ. 5.05 లక్షల కోట్లుగా నమోదైంది. అయితే, 2023-24 నాటికి తెలంగాణ జీఎస్డీపీ రూ.14.64 లక్షల కోట్లకు చేరింది. పదేండ్లలో తెలంగాణ జీఎస్డీపీ రూ.9.59 లక్షల కోట్ల మేర పెరిగింది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి జీఎస్డీపీ స్థిరంగా పెరుగుతూనే ఉన్నది. వృద్ధిరేటులో 13 పెద్ద రాష్ట్రాలను వెనక్కినెట్టి అగ్రస్థానంలో నిలిచింది. కరోనా ప్రభావం ఉన్న 2019-20, 2020-21లోనూ తెలంగాణ వృద్ధిరేటు దేశాన్ని అధిగమించింది. పదేండ్లలో తెలంగాణ జీఎస్డీపీ వృద్ధిరేటు 190 శాతంగా రికార్డయింది. తెలంగాణ నమోదుచేసిన వృద్ధిరేటులో మూడోవంతు వృద్ధిరేటును కూడా బీహార్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, జార్ఖండ్ తదితర రాష్ట్రాలు నమోదు చేయకపోవటం గమనార్హం.

రుణాల కట్టడిలో ఆదర్శం

ఏ ఆర్థిక వ్యవస్థ నడవాలన్నా అప్పులు చేయడం పరిపాటి. అగ్రరాజ్యాలుగా చెప్పుకొనే అమెరికా, బ్రిటన్ కూడా రుణగ్రస్థ దేశాలే. కేంద్రం నుంచి సాయం అందకపోయినా, కొత్త రాష్ట్రమైనప్పటికీ రుణాలను పరిమితంగానే తీసుకొన్నది తెలంగాణ. జీఎస్డీపీతో పోలిస్తే అతి తక్కువ అప్పులు చేస్తున్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ ఉండటమే దీనికి నిదర్శనం. పెద్ద రాష్ట్రాల సూచీలో జీఎస్డీలో అప్పుల పరంగా తెలంగాణ కింది నుంచి ఐదో స్థానంలో ఉండగా, జీఎస్డీపీలో ఎక్కువ అప్పులు చేసిన రాష్ట్రాలుగా పశ్చిమబెంగాల్, రాజస్థాన్, బీహార్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం కేంద్రం దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 40 శాతానికి మించి అప్పులు చేయకూడదు. కానీ, కేంద్రం అప్పులు జీడీపీలో 62 శాతానికిపైగా ఉన్నట్టు నివేదికలు చెప్తున్నాయి. కేంద్రంతో పోల్చిచూసినా.. తెలంగాణ చేసిన అప్పులు నియంత్రణలోనే ఉన్నాయని దీన్ని బట్టి అర్థమవుతున్నది.

రాబడిలోనూ రారాజే

పదేండ్ల కేసీఆర్ హయాంలో రాజ్యాంగబద్ధంగా రావాల్సిన నిధులను కేంద్రం విడుదల చేయకున్నా.. స్వశక్తితో తెలంగాణ నిధులను సమకూర్చుకొన్నది. 2014-15 నుంచి 2022-23 వరకు తెలంగాణలో సొంత పన్నుల వార్షిక సగటు వృద్ధిరేటు 12 శాతం కంటే ఎక్కువగానే నమోదైంది. ఇది దేశంలోని ఇతర పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే అత్యధికం. అతి తక్కువ సమయంలో ఎక్కువ వృద్ధిరేటు నమోదు చేసిన రాష్ట్రంగా కూడా తెలంగాణ రికార్డు సృష్టించింది. పదేండ్లలో బడ్జెట్‌లో మూలధన వ్యయాన్ని ఎక్కువగా ఖర్చు చేసిన రాష్ట్రంగా కూడా తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. వ్యవసాయరంగంలో మౌలిక వసతుల కల్పన, 24 గంటల తాగునీరు, నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసిన రాష్ట్రంగానూ తెలంగాణ కొత్త రికార్డులను సృష్టించింది. పరిశ్రమల స్థాపన, ఐటీ ఎగుమతులు, ఉద్యోగకల్పన.. ఇలా దాదాపు డజను రంగాల్లో తెలంగాణ మిగతా రాష్ట్రాల కంటే గొప్ప పురోగతి సాధించింది.

> తెలంగాణ చిన్న రాష్ట్రమైనా.. దేశ జీడీపీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని కేసీఆర్ పదే పదే చెప్తుంటారు. గణాంకాలు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నది. ప్రస్తుత ధరల వద్ద పరిశీలిస్తే..

సంవత్సరం	దేశ జీడీపీలో వాటా
2014-15	4.1%
2015-16	4.2 %
2016-17	4.3%
2017-18	4.4%
2018-19	4.5%
2019-20	4.7%
2020-21	4.9 %
2021-22	4.9%
2022-23	4.9%

సంపద పెరిగిన వాస్తవమిది..

రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3,47,299గా, జీఎస్డీపీని రూ.14.63 లక్షల కోట్లుగా భట్టి చెప్పారు. 2014లో రూ.1,12,162గా ఉన్న తలసరి ఆదాయం 3 రెట్లు ఎలా పెరిగిందో చెప్పలేదు. రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.5.78 లక్షల కోట్లుగా ఉన్న జీఎస్డీపీ రెండున్నర రెట్ల కుపైగా ఎలా వృద్ధి సాధించిందో వివరించలేదు. రాష్ట్ర బడ్జెట్ రూ.లక్ష కోట్ల నుంచి మూడు రెట్లకు పెరిగి.. రూ.2.91 లక్షల కోట్లకు ఎందుకు ఎదిగిందో ప్రజలకు వెల్లడించలేదు. ఎందుకంటే.. ఈ సంపద పెరుగుదలకు కారణం బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ కాబట్టి.

అప్పుల ప్రచారమిది..

> పదేండ్లలో తెలంగాణ అప్పు రూ.75,577 కోట్ల నుంచి రూ.6.71 లక్షల కోట్లకు పెరిగింది. దానికి అనుగుణంగా రాష్ట్ర అబివృద్ధి జరగలేదు
>
> - బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ, జాతీయ తలసరి ఆదాయం (రూ.లో)

ఆర్థిక సంవత్సరం	తలసరి ఆదాయం		వృద్ధి శాతం	
	తెలంగాణ	దేశం	తెలంగాణ	దేశం
2014-15	1,24,104	86,647	10.6	9.5
2015-16	1,40,840	94,797	13.5	9.4
2016-17	1,59,395	1,04,880	13.2	10.6
2017-18	1,79,358	1,15,224	12.5	9.9
2018-19	2,09,848	1,25,946	17.0	9.3
2019-20	2,31,326	1,32,341	10.2	5.1
2020-21	2,25,663	1,27,065	-2.4	-4.0
2021-22	2,70,839	1,48,524	20.0	16.9
2022-23	3,12,398	1,72,276	15.3	16.0
2023-24	3,47,299	1,83,236	11.1	6.3

జీఎస్డీపీ/జీడీపీ పెరుగుదల ఇలా..

ఆర్థిక సంవత్సరం	జీఎస్డీపీ/జీడీపీ (రూ. కోట్లలో)		వృద్ధి శాతం	
	తెలంగాణ	దేశం	తెలంగాణ	దేశం
2014-15	5,05,849	1,24,67,959	12.0	11.0
2015-16	5,77,902	1,37,71,874	14.2	10.5
2016-17	6,58,325	1,53,91,669	13.9	11.8
2017-18	7,50,050	1,70,90,042	13.9	11.0
2018-19	8,57,427	1,88,99,668	14.3	10.6
2019-20	9,50,090	2,01,03,593	10.8	6.4
2020-21	9,42,814	1,98,29,927	-0.8	-1.4
2021-22	11,28,907	2,34,71,012	19.7	18.4
2022-23	13,13,391	2,72,40,712	16.3	16.1
2023-24	14,63,960	2,95,36,500	11.4	8.4

రాష్ట్ర బడ్జెట్ పెరిగిందిలా..

సంవత్సరం	బడ్జెట్ అంచనాలు (రూ.కోట్లలో)	పెరుగుదల (శాతం)
2014-15	1,00,637	-
2015-16	1,15,689	14.95%
2016-17	1,30,415	12.72%
2017-18	1,49,645	14.74%
2018-19	1,74,453	16.57%
2019-20 (ఓట్ ఆన్ అకౌంట్)	1,82,059	4.35%
2020-21	1,82,914	0.46%
2021-22	2,30,825	26.19%
2022-23	2,56,858	11.27%
2023-24	2,90,296	13.01%
2024-25	2,91,149	0.25%

జీఎస్డీపీ(రూ. లక్షల కోట్లు)

	2014-15	2023-24
తెలంగాణ	5.05	14.64
ఆంధ్రప్రదేశ్	5.24	14.49
మధ్యప్రదేశ్	4.79	13.17
ఒడిశా	3.14	8.65
రాజస్థాన్	6.15	15.70
తమిళనాడు	10.72	26.71
గుజరాత్	9.21	22.61
కర్ణాటక	9.13	22.41
ఉత్తరప్రదేశ్	10.11	24.39
పశ్చిమ బెంగాల్	7.18	17.19
ఛత్తీస్‌గఢ్	2.21	5.07
బీహార్	3.43	7.81
మహారాష్ట్ర	17.79	38.78
జార్ఖండ్	2.18	4.23

అప్పులు

	జీఎస్డీపీ (రూ. లక్షల కోట్లు)	అప్పుల శాతం
పశ్చిమ బెంగాల్	17.19	37.1
రాజస్థాన్	15.70	36.8
బీహార్	7.81	35.7
ఆంధ్రప్రదేశ్	14.49	33.3
ఉత్తరప్రదేశ్	24.39	31.7
మధ్యప్రదేశ్	13.17	30.4
జార్ఖండ్	4.23	27
తమిళనాడు	26.71	25.6
ఛత్తీస్‌గఢ్	5.07	25
తెలంగాణ	14.64	23.8
కర్ణాటక	22.41	23
మహారాష్ట్ర	38.78	18.2
గుజరాత్	22.61	15.3
ఒడిశా	8.65	13.1

తలసరి ఆదాయం (రూ.ల్లో)

	2014-15	2023-24
తెలంగాణ	1,24,104	3,47,299
ఆంధ్రప్రదేశ్	93,903	2,42,479
కర్ణాటక	1,30,024	3,32,926
మధ్యప్రదేశ్	55,678	1,42,565
ఒడిశా	63,345	1,61,437
తమిళనాడు	1,29,494	3,13,955
పశ్చిమ బెంగాల్	68,876	1,54,119
ఉత్తరప్రదేశ్	42,267	93,514
రాజస్థాన్	76,429	1,67,614
గుజరాత్	1,27,017	2,73,558
ఛత్తీస్‌గఢ్	72,936	1,47,361
బీహార్	28,671	54,111
మహారాష్ట్ర	1,32,836	2,42,247
జార్ఖండ్	57,301	91,874

సొంత పన్నుల రాబడిలో తెలంగాణ వృద్ధి ఇలా..

ఆర్థిక సంవత్సరం	సొంత పన్నుల రాబడి (రూ. కోట్లలో)
2014-15	29,288
2015-16	39,975
2016-17	48,408
2017-18	58,177
2018-19	65,040
2019-20	67,597
2020-21	79,196
2021-22	92,910
2022-23	1,08,211
2023-24	1,38,181

463 మంది గ్రామ కార్యదర్శుల రెగ్యులరైజ్

హైదరాబాద్, జూలై 26 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో మరో 463 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారిని, నేరుగా రాత పరీక్ష ద్వారా నియమితులైనవారిని రెగ్యులరైజ్ చేస్తున్నారు.

డయల్ 100, 112 పాత్ర కీలకమైంది: డీజీపీ

హైదరాబాద్, జూలై 26 (నమస్తే తెలంగాణ) : శాంతి భద్రతలు కాపాడటంలో, త్వరితగతిన పోలీసు సిబ్బంది స్పందించడంలో డయల్ 100, 112 కీలకపాత్ర పోషిస్తాయని, వీటి ద్వారా వచ్చిన కాల్స్‌పై సత్వర చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్ పోలీసులను ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో డయల్ 100, 112 పనితీరుపై పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. పోలీసు సిబ్బందిపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే నైపుణ్యం, స్పందనలో అత్యున్నత ప్రమాణాలను పాటించాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ డీజీ మహేశ్ ఎం భగవత్, టెక్నికల్ డీజీ వీవీ శ్రీనివాసరావు, ఐజీలు రమేశ్, సత్యనారాయణ, హైదరాబాద్ సిటీ జాయింట్ సీపీ పరిమళ హన విలువైన సూచనలు అందించారు.

వైద్యశాఖ బదిలీల్లో అక్రమాలు?

మొదటిపేజీ తరువాయి...

ఒక్కచోటే పాతుకుపోయిన నర్సుల నుంచి ప్రొఫెసర్ల దాకా తమ సీట్లను పదిలం చేసుకోవడానికి అడ్డదారులు తొక్కినట్టు గుర్తించారని తెలిసింది. ఈ క్రమంలో చేతులు మారిన డబ్బు కోట్లలో ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు తేల్చినట్టు సమాచారం. రాష్ట్రంలో ఇతర శాఖల్లో సజావుగా బదిలీలు జరుగుతుండగా.. వైద్యశాఖలో మాత్రం బదిలీలపై ఆరోపణలు రావడం, ధర్నాలు, రాస్తారోకోలు జరిగే స్థాయికి చేరడంతో ముఖ్యమంత్రి ఆరా తీసినట్టు వార్తలు వచ్చాయి. ఈ విషయంలో లోతుగా విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్టు సచివాలయ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఇంటెలిజెన్స్ వర్గాలు రంగంలోకి దిగాయని, సమగ్ర నివేదిక రూపొందించాయని సమాచారం. ఈ నివేదికలో ఓ హెచ్‌వో డీ, అదే కార్యాలయంలో పనిచేస్తున్న ముగ్గురు అధికారులు, మంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు, వివిధ అసోసియేషన్ల నాయకులు ఉన్నట్టు సమాచారం.

పేర్లు తప్పించేందుకు లక్షలు..

హైదరాబాద్‌తోపాటు వరంగల్, కరీంనగర్ వంటి నగరాల్లో పనిచేసేందుకే వైద్యశాఖ సిబ్బంది ఆసక్తి చూపుతుంటారు. అందుకే నర్సులు మొదలు ప్రొఫెసర్ల వరకు దశాబ్దాలుగా అక్కడే పాతుకుపోయారు. చాలామంది ప్రభుత్వ దవాఖానలో పార్ట్ టైమ్ పని చేస్తూ.. సొంతంగా ప్రైవేట్ హాస్పిటళ్లు ఏర్పాటు చేసుకొని, లేదా కన్సల్టేషన్ల ద్వారా భారీగా సంపాదించడానికి అలవాటు పడ్డారు. ఇప్పుడు జిల్లాలకు బదిలీ అయితే ఈ దందా చేజారుతుందన్న ఉద్దేశంతో తమ పోస్టును కాపాడుకోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. రూ.లక్షలు పోసైనా సరే బదిలీని అడ్డుకునేందుకు సిద్ధం అయ్యారని చెప్తున్నారు. ఇదే అదునుగా బదిలీల్లో కోరుకున్న చోట పోస్టింగ్ ఇప్పిస్తామంటూ కొందరు అక్రమార్కులు మధ్యవర్తుల అవతారం ఎత్తారని ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. పోస్టింగ్ కొనసాగిస్తామని ఒక్కొక్కరి వద్ద రూ.లక్షలు వసూలు చేసినట్టు తమ విచారణలో తేలిందని నివేదికలో పేర్కొన్నట్టు సమాచారం. అందుకే కొందరికి అర్హత లేకున్నా ఆఫీస్ బేరర్లుగా సర్టిఫికెట్లు వచ్చాయని, బదిలీల కౌన్సెలింగ్‌లో సీనియార్టీ జాబితా నుంచి పేర్లు మాయం అయ్యాయని, మరికొందరు తప్పుడు వివరాలు అప్‌లోడ్ చేశారని ఇంటెలిజెన్స్ నివేదికలో ప్రస్తావించించినట్టు సమాచారం. ఈ దందాలో మంత్రి ఆఫీసు అధికారుల హస్తం కూడా ఉందని తేల్చినట్టు సమాచారం. మంత్రి పేరు చెప్పి పలు జిల్లాల డీఎంహెచ్‌వోల నుంచి కూడా డబ్బులు వసూలు చేసినట్టు నివేదికలో పేర్కొన్నట్టు తెలిసింది. అడిగినంత ఇస్తేనే ఆ పదవిలో కొనసాగుతారని.. లేదం టే వేటు తప్పదని బెదిరించినట్టు తెలిసింది. ఓ ప్రైవేట్ వ్యక్తి ద్వారా ఈ డబ్బులను సేకరించినట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయట.

తప్పు మీదంటే మీదే..

వైద్యశాఖలో ప్రధానంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ విభాగంలో బదిలీలు గందరగోళంగా మారాయి. డీఎంఈ, టీవీవీపీ తదితర విభాగాల్లోనూ ఆరోపణలు వినిపించినా.. పెద్దగా బయటికి రాకుండా 'మేనేజ్' చేశారని చెప్పుకుంటున్నారు. కానీ డీపీహెచ్ పరిధిలో వేలాది మంది ఉద్యోగులు ఉండటం, నిబంధనలకు విరుద్ధంగా వందల మందికి మినహాయింపులు దక్కడంతో రచ్చ జరిగిందని చెప్తున్నారు. సీనియార్టీ జాబితాను మూడు సార్లు మార్చినా లోపాలు బయటపడిన సంగతి తెలిసిందే. దీంతో ఏకంగా కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ ముందు నర్సులు అర్ధరాత్రి దాకా ధర్నా చేశారు. దీంతో ముఖ్యమంత్రి ఈ విషయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో హెచ్‌వోడీలు తమ తప్పులేదని చెప్పుకోవడానికి విశ్వప్రయత్నం చేసినట్టు సమాచారం. డీఎంఈ పరిధిలో పనిచేస్తున్న నర్సులు సరిగా వివరాలు ఇవ్వకపోవడం వల్లే నర్సుల సీనియార్టీ, వేకెన్సీ పోస్టుల జాబితాల్లో తప్పులు దొర్లాయని డీపీహెచ్ ఆరోపించారు. ఈ మేరకు ఇటీవలే డీఎంఈకి ఓ లేఖ రాశారు. 23 దవాఖానల నుంచి తమకు వచ్చిన వివరాలు తప్పుల తడకగా ఉన్నాయంటూ అందులో పేర్కొన్నట్టు సమాచారం. మొత్తం నర్సింగ్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇచ్చి, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని సూచించినట్టు తెలిసింది. దీంతో.. డీపీహెచ్, ఆయన కింది అధికారులు తప్పు చేసి మాపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ డీఎంఈ విభాగం మండిపడుతున్నట్టు సమాచారం. ఈ వ్యవహారం పైనా ఇంటెలిజెన్స్ నివేదిక ఇచ్చినట్టు సమాచారం. మొత్తంగా ఈ వ్యవహారంతో అటు ప్రభుత్వం పరువు పోవడంతోపాటు, ఇటు అసెంబ్లీ సమావేశాల వేళ ప్రతిపక్షాలకు ఒక అస్త్రం ఇచ్చినట్టు అయ్యిందని ప్రభుత్వ పెద్దలు తలలు పట్టుకుంటున్నారని సమాచారం.

इंटरनेशनल एडवांस्ड रिसर्च सेंटर फॉर पाउडर मेटलर्जी एंड न्यू मटेरियल्स (एआरसीआई), हैदराबाद

INTERNATIONAL ADVANCED RESEARCH CENTRE FOR POWDER METALLURGY AND NEW MATERIALS (ARCI)

(An Autonomous R&D Centre of Department of Science & Tech. Govt. of India)

Balapur Post, Hyderabad – 500 005, TELANGANA.

वि.स.एआरसीआई/एचआरटी/सीएमी/2/2024 Advt. No. ARCI/HRD/RECT/2/2024

Recruitment of Administrative and Technical Staff

एआरसीआई, हैदराबाद सीधी भर्ती के आधार पर निम्नलिखित पदों को भरने के लिए ऑनलाइन आवेदन आमंत्रित करता है

ARCI, Hyderabad invites online applications to fill-in the following posts on Direct Recruitment Basis:

Name of the post with details	Essential Qualifications & Experience
1. सहायक 'ए'/Assistant "A" पदों की सं./No. of posts : 5 वेतन स्तर/ Pay level : 5 आयु/Age: 28 years आरक्षण/Reservation (UR-3;OBC-1,EWS-1)	स्नातक की डिग्री के साथ सरकारी कार्यालयों में प्रशासन/भाग्य संसाधन/वित्त/भंडार/सचिवालय कार्यों में 3 वर्ष के अनुभव। Bachelor's degree with 3 years experience in Government Departments in Admin./HR/Finance/Stores/Secretarial works.
2. तकनीकी सहायक 'ए'/Technical Assistant "A" पदों की सं./No. of posts: 7 वेतन स्तर/ Pay level: 6 आयु/Age: 30 years आरक्षण/Reservation (UR-4;OBC-1,SC-1, EWS-1)	बीएससी (रसायन विज्ञान) या सिविल/मैकेनिकल/धातुकर्म में 3 वर्ष का पूर्णकालिक डिप्लोमा। B.Sc. (Chemistry) or 3 years full time Diploma in Civil/Mechanical/ Metallurgy.
3. तकनीशियन/Technician "A" पदों की सं./No. of posts: 3 वेतन स्तर/Pay level: 4 आयु/Age: 28 years आरक्षण/Reservation (UR-1;OBC-1,EWS-1)	मैट्रिक/10वी/एसएससी के साथ वेल्डर/टर्नर/इलेक्ट्रीशियन ट्रेड में 2 वर्ष का पूर्णकालिक आईटीआई और उद्योग/आर एंड डी प्रयोगशालाओं में तीन (3) वर्ष का तकनीकी अनुभव। Matriculation/10th/SSC plus 2 years full time ITI in Welder/Turner/ Electrician trade and three (3) years technical experience in Industry/R&D laboratories